# హనుమంత వాహనంపై శ్రీ గోవిందరాజస్వామి వైభవం





**తిరుపతి పెన్ పవర్ జూన్ 7 :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం ఉదయం 7 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా ప్రసిద్ధిగాంచినవాడు హనుమంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమకు ఆత్మతత్వాన్ని బోధించినట్టు ప్రాచీనవ్మాయం నుండి తెలుస్తోంది. బుద్ధి, బలము, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, అజాడ్యం, వక్తృత్వం హనుమంతుని స్మరిస్తే లభిస్తాయి. శరణాగతికి ప్రతీకగా స్వామివారు హనుమంత వాహనంపై ఊరేగుతారు. అనంతరం ఉదయం 10 నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు తరువాయి 4లో..

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో

# అలిపిరి టోల్ ప్లాజా సెంటర్‌ను తీర్చిదిద్దాలి

**- టిటిడి ఈవో జె.శ్యామల రావు**





**తిరుమల పెన్ పవర్ జూన్ 7 :** తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం అలిపిరి టోల్ ప్లాజా సెంటర్ ను అత్యాధునిక తనిఖీ కేంద్రంగా తీర్చిదిద్దేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను టిటిడి ఈవో జె. శ్యామల రావు ఆదేశించారు. టిటిడి ఈవో ఛాంబర్‌లో శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ అత్యాధునిక తనిఖీ కేంద్రంగా అలిపిరి టోల్ ప్లాజా సెంటర్ ను మార్చడం వల్ల భక్తులు ఎక్కువ సమయం వేచియుండకుండా వచ్చిన వారికి వచ్చినట్లు స్కానింగ్ చేయవచ్చు, మరింత వేగంగా లగేజీని భక్తులకు అందించవచ్చునని అన్నారు.

భక్తుల వాహనాలు, లగేజీని తక్కువ సమయంలో స్కాన్ చేయడం వల్ల సమయం ఆదా అవుతుందన్నారు. ద్విచక్ర వాహనాలు, నాలుగు మరియు ఆరు చక్రాల వాహనాలను మరింత వేగంగా స్కానింగ్ చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. టోల్ ప్లాజాను శాస్త్రీయంగా స్కానింగ్ చేసేందుకు వీలుగా మానవ వనరులు, సాంకేతిక పరిజ్ఞానం, క్యూ మేనేజ్మెంట్, భద్రత, సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ, అత్యాధునిక సిసి కెమెరాల ఏర్పాటు, మౌళిక సదుపాయాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ లలో స్కానింగ్ చేసి లగేజీని జాగ్రత్తగా అందిస్తున్న అంశాలను పరిశీలించాలన్నారు. భక్తులు తమ లగేజీని డిపాజిట్ చేసి తిరుమల చేరుకునే సమయానికి లగేజీ సమాచారాన్ని భక్తులకు అందించే అంశంపై టిటిడి ఐటీ విభాగం, విజిలెన్స్ శాఖ కసరత్తు చేయాలన్నారు. భక్తులకు సౌకర్యవంతంగా, సమయానికి, వేగంగా, భద్రంగా లగేజీని అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. శ్రీవారి మెట్టు మార్గం ద్వారా కాలినడకన వెళ్లే దివ్యదర్శనం భక్తులకు టోకెన్లను అక్కడే జారీ చేయడం వల్ల భక్తులు అసౌకర్యానికి గురౌతున్నారనే ఫిర్యాదులు రావడంతో భూదేవి కాంప్లెక్స్ కు తాత్కాలికంగా శుక్రవారం సాయంత్రం నుండి మార్చామన్నారు. శ్రీవారి మెట్టు మార్గం ద్వారా తరువాయి 5లో..

## షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కోసం

# అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

- ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 07 :** ఈనెల 9న ప్రతిష్టాత్మకంగా నిర్వహించే షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి యోగాంధ్ర కార్యక్రమం, షైనింగ్ స్టార్స్ కార్యక్రమం, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, తదితర అంశాలపై డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కింద 184 మంది 10వ తరగతి విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల నగదు చొప్పున అందజేయాలని ఆదేశించారు. జిల్లా కార్యక్రమానికి సంబంధించి వెన్యూ గుర్తించాలని, ఈ కార్యక్రమం కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈనెల 8వతేదీన ఆదివారం నగరంలోని శిల్పారామంలో చేపట్టే యోగాంధ్ర కార్యక్రమం కోసం లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలన్నారు. ఈనెల 12వ తేదీ తరువాయి 4లో..

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

## సంబంధిత అధికారులను ఆదేశించిన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 07 :** రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం పనులు చకచకా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 10వ తేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించనున్నారన్నారు. జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం అవసరమైన మనుషులను నియమించాలన్నారు. భవనం ముందు భాగంలో గార్డెన్ ఏర్పాటు కోసం ప్రణాళిక ఉండాలని, గార్డెన్ ను అందంగా తయారు చేయాలని, లైటింగ్ బాగుండాలని, కింది భాగంలో క్లీనింగ్, పాలిషింగ్ చేపట్టాలన్నారు. భవనం చూసేందుకు అందంగా కనిపించాలని, స్టిక్కర్స్ అన్ని తొలగించాలని, రౌండ్ టేబుల్ లో ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, రతన్ టాటా లోగో డిజైన్ బాగా చేయించాలన్నారు. వృధాగా ఉన్న మెటీరియల్ ని తొలగించాలని, ప్లంబింగ్ పనులు చేయించాలని, కిటికీలకు గ్లాసెస్ వేయించాలని, డిజైన్ లో ఉన్న వాటిని అలాగే ఉంచి మిగిలిన వాటిని తొలగించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మైక్ ఫెసిలిటీ తో పాటు బ్యాక్ గ్రౌండ్ కూడా బాగా ఉండాలని సూచించారు. విండోస్ పెయింటింగ్, క్లీనింగ్, ఆయిలింగ్, వైరింగ్, వాటర్ లీకేజ్ అరికట్టుట, తదితర అన్ని రకాల పనులను చకచగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఎస్ఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఆర్.అండ్.బి డిఈలు బాల కాటమయ్య, పద్మనాభ రెడ్డి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, తహసీల్దార్ హరికుమార్, ఏఈలు కోటేశ్వర్ రెడ్డి, వై.కావ్య, ఎం.కావ్య, కాంట్రాక్టర్లు, హార్టికల్చర్ అధికారి పల్లవి, తదితరులు పాల్గొన్నారు.



# డోన్‌లో పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి





**డోన్ పెన్ పవర్ జూన్ 7 :** డోన్ పట్టణంలో రూ. 25 లక్షలతో నిర్మించిన పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని స్థానిక శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి పోలీస్ ఉన్నతాధికారులు, స్థానిక కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు. పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం, పోలీస్ శాఖకు కేటాయించిన డ్రోన్‌ను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రోన్ పనితీరును మంత్రికి ఆపరేట్ చేసిన పోలీసులు వివరించారు. ఈ డ్రోన్ కోసం తన సొంత నిధులు రూ. 5.50 లక్షలు ఇచ్చిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, రాయలసీమ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, డోన్ ఆర్డీవో నరసింహులు, డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీఐ సీఐ మోహన్ రెడ్డి, డోన్ అర్బన్ సీఐ ఇంతియాజ్ బాషా, డోన్ రూరల్ సీఐ సీఎం రాకేష్, బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్, బేతంచెర్ల టౌన్ సీఐ వెంకటేశ్వర్లు, బేతంచెర్ల రూరల్ సీఐ మంజునాథ్, ప్యాపలి సీఐ వెంకటరామిరెడ్డి, డోన్ అర్బన్ ఎస్సైలు శరత్ కుమార్ రెడ్డి, నరేంద్ర కుమార్, డోన్ రూరల్ ఎస్సై మమత, ఆర్&బీ డీఈ ప్రసాద్ రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ గంగాధర్, ఆర్&బీ ఏఈ శ్రీహరి, పంచాయతీ రాజ్ ఏఈ నారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.


అనంతరం స్థానిక ఆర్ అండ్ గెస్ట్ హౌస్‌లో పోలీస్ ఉన్నత అధికారులతో కలిసి ప్రెస్ మీట్‌లో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులతో డోన్ సబ్ డివిజన్ కార్యాలయంలో నూతన భవనాన్ని పోలీసు సిబ్బంది, అధికారులు ఏర్పాటు చేయడం ఆనందకరం.. కంటికి రెప్పలా ప్రజలను అనునిత్యం కాపాడుతూ తమ యోగక్షేమాలు కూడా మర్చిపోయే డిపార్ట్మెంట్.. పోలీస్ శాఖ అని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీస్ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని తరువాయి 4లో..

# గుడిలో చెప్పులు వేసుకున్న భక్తులు

## ఆలయ అధికారులపై మండి పడుతున్న భక్తులు

## మమ్మల్ని క్షమించు చెంగాళమ్మ...

## అమ్మణ్ణి ఆలయంలో చెప్పులతో భక్తుల చక్కర్లు!



**సూళ్లూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 7 :** సూళ్లూరుపేట శ్రీ చెంగాళమ్మ ఆలయ ప్రాంగణంలో చెప్పులతో తిరుగుతున్న భక్తులు. సనాతన ధర్మం, హిందూ సాంప్రదాయాలు దెబ్బతినేలా వ్యవహరించిన తీరుపై పలువురు భక్తులు ఆగ్రహం అమ్మణ్ణి ముఖ ద్వారం వద్ద చెప్పులను వదిలి వెళ్లినా పట్టించుకోని ఆలయ సిబ్బంది. శ్రీ చెంగాలమ్మ ఆలయంలోని సిబ్బంది తీరు పట్ల మండిపడుతున్న భక్తులు మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్న పట్టణ వాసులు ఆలయంలో చెప్పులు వేసుకుని వెళ్లడం అపచారం. భక్తులు ఆలయ పరిసరాల్లో చెప్పులు లేకుండానే ఉండాలి. ఈ నియమం చాలా ఆలయాల్లో ఉంది.కొందరు భక్తులు ఆలయంలోకి చెప్పులు వేసుకుని వెళ్లడం వివాదానికి దారితీస్తుంది అని భక్తులు వాపోతున్నారు.

## ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన

# శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు



**తిరుపతి పెన్ పవర్ జూన్ 7 :** అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 7.30 నుండి 8.00 గంటల మధ్య మిథున లగ్నంలో వైఖానసాగమోక్తంగా ధ్వజారోహణ ఘట్టం జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 5.30 నుండి 6.00 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా తన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద విశేషపూజా కార్యక్రమాలు జరిగాయి. అంతకుముందు భేరితాడనం, భేరిపూజ, ధ్వజపటం, నవసంధి, శ్రీవారి మాడ వీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహించారు. మిథున లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి నూతన వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. ఎన్ని దానాలు చేసినా ధ్వజారోహణకార్యంలో గరుడారోహణం వీక్షించిన భక్తులు పునీతులు అవుతారని పురాణాలు చెబుతున్నాయి. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుంది.

**టిటిడి పటిష్ఠ ఏర్పాట్లు :** బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున టిటిడి పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టింది. బ్రహ్మోత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు భక్తులకు అన్నదానం, ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు, పుష్పాలంకరణలు, క్షేత్ర మహిమను తెలిపేలా ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేశారు. ఎస్వీ మ్యూజిక్ కళాశాల, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్వామివారి ఆలయ ప్రాంగణంలో ధార్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని టిటిడి కోరుతోంది. అనంతరం ఉదయం 9.30 నుండి 11.00 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం తరువాయి 5లో..



# మహానందిలో 2వేల మందితో యోగాంధ్ర కార్యక్రమాలు

## సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతత కోసం యోగా అవసరం : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**మహానంది/నంద్యాల, పెన్ పవర్ జూన్ 07 :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకుంటూ యోగాను మన దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం మహానంది పుణ్యక్షేత్ర ప్రాంగణంలో 2000 మందిచే నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్‌లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఊరు వాడా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకోవాలన్నారు. యోగాను మన దైనందన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవడానికి "యోగా ఫర్ వన్ ఎర్త్-వన్ హెల్త్" అనే నినాదంతో యోగా మాసోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు.

నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందని కలెక్టర్ తెలిపారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని అందులో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైల దివ్యక్షేత్రంలో, మహానంది, అహోబిలం, బెలుం గుహలు, పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకునేలా పకడ్బందీ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న మాస్టర్ ట్రైనర్స్ లచే జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున 8 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేలా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. శారీరికంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండడానికి మన జీవన విధానంలో యోగాను నిత్య కృత్యం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎంతో అనుభవజ్ఞులైన యోగ గురువులు ఉన్నారని అందులో మొదటి (కర్టెన్ రైజర్స్) రోజున నేచర్ క్యూర్, శ్రీశైలంలో పతాంజలి టీమ్, మహానంది క్షేత్రంలో రామచంద్ర మిషన్ కు చెందిన యోగ గురువుల ద్వారా సాధన చేయడం జరిగిందని కొత్తగా యోగ చేసే వారికి కూడా ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేయడానికి కృషిచేసిన జాయింట్ కలెక్టర్, మహానంది దేవస్థానం సిబ్బంది, జిల్లా అధికారులకు యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని కలెక్టర్ అభినందించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజులపాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా యోగానంద కార్యక్రమాలతో తరువాయి 4లో..

## శ్రీకాళహస్తి దేవస్థాన అన్నదానముకు లక్ష రూపాయలు విరాళం అందించిన నెల్లూరు వాసి తేజ్ గణేష్



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్ /ప్రతినిధి/జూన్ 7 :** దక్షిణ కైలాసంగా పేరు పొందిన శ్రీకాళహస్తి స్వామి దేవస్థాన అన్నదానమునకు నెల్లూరు వాసి తేజ్ గణేష్ మరియు వారి కుటుంబ సభ్యులు 100116/- (ఒక లక్ష నూట పదహారు రూపాయలు) డిడి ని విరాళముగా దేవస్థానం సూపర్డెంట్ నాగభూషణం, ఏఈఓ సతీష్ మాలిక్ , పిఆర్ఓ రవి కి అందించారు. అనంతరం విరాళధాతకు దేవస్థానం తరపున ప్రత్యేక దర్శనం కల్పించి, వేద పండితుల ఆశీర్వదంతో తీర్థప్రసాదాలు అందించారు.

## జూన్ 9 నబోయకొండ వద్ద సుమారు 2 వేల మందితో యోగాంధ్ర కార్యక్రమం : జిల్లా కలెక్టర్



**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 07 :** జూన్ 09 సోమవారం చౌడేపల్లి మండలం బోయకొండ దేవస్థానం వద్ద యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా పర్యటకశాఖ అధికారిని ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ పై వివిధ శాఖల అధికారులు ఆయుష్ నోడల్ అధికారులు, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లు తో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రాంతాలలో యోగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా ఇదివరకే కాణిపాకం, పులిగుండు నందు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, జూన్ 09 సోమవారం చౌడేపల్లి మండలం బోయకొండ దేవస్థానం వద్ద ఉ.7 గం.ల నుండి ఉ.8 గం.ల వరకు కార్యక్రమ నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలనన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## జిల్లా క్రికెట్ జట్టుకి ధర్మవరం బాలిక



**ధర్మవరం పెన్ పవర్ జూన్ 7 :** ధర్మవరంలోని ఆర్‌టిడి స్పోర్ట్స్ సెంటర్‌లో రోజువారీ ప్రాక్టీస్ చేస్తున్న జెన్నె గోపి చందన యు-15 బాలికల విభాగంలో నెల్లూరులో ఈ నేల 9వ నుండి 15వ వరకు జరిగే జిల్లా క్రికెట్ టోర్నమెంట్ లో అనంతపురం జట్టుకి ఎంపికా అయిండి అని ధర్మవరం ఆర్‌టిడి క్రికెట్ కోచ్ రాజశేఖర్ తెలియజేసారు . ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది మరియు ఇంచార్జి హరీష్ బాబు, చందనని కలిసి అభినందించారు. ఆర్‌టిడి ఉచిత కోచింగ్ సెంటర్లు పెట్టడం వల్ల ప్రతిభ ఉన్న ప్రతి ప్లేయర్స్‌కి తమ ప్రతిభని నిరూపించుకోవడానికి అవకాశం దక్కుతున్నాయని అందుకే ఆర్‌టిడి చేస్తున్న కృషి చాలా గొప్పది అని అన్నారు.

## కడపలో "కోరా షూ మేకర్స్" ప్రారంభం







**కడప పెన్ పవర్ జూన్ 7 :** మానవ ఇన్ ఫ్రంట్, శబరిశ్రీ థియేటర్ ఎదురుగా, కడపలో సరికొత్త ప్రిమియం బ్రాండెడ్ షూ షోరూమ్ "కోరా షూ మేకర్స్" ను ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి ప్రత్యేక అతిథులుగా పాల్గొని షోరూమ్‌ను ప్రారంభించారు. కడప ప్రజలకు మోడరన్, హై క్వాలిటీ ఫుట్వేర్ ఎంపికలు అందించేందుకు ఈ షోరూమ్ పెద్ద వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## సాయి శ్రీచైతన్య కళాశాల విద్యార్థుల విజయకేతనం




**పలమనేరు జూన్ 7 ,(పెన్ పవర్) :** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ మరియు ఇంప్రూవ్మెంట్ పరీక్షల ఫలితాలలో నియోజకవర్గం లోని సాయి శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఇందులో బైపిసి గ్రూపు నందు హారికరెడ్డి మరియు ఇక్రా అను ఇద్దరు విద్యార్థినులు 440 మార్కులకు 435 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకును మరియు పలమనేరు నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వీరిద్దరి తర్వాత ఇదే గ్రూపు నందు తౌఫిక్ మరియు శశికళ అను ఇద్దరు 434 మార్కులు సాధించారు.ఇంకా సీఈసీ గ్రూపు నందు మనీషా అను విద్యార్థిని 500 మార్కులకు 491 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమమైన ర్యాంకును సాధించింది. మరియు ఎంపీసీ గ్రూపుకు చెందిన దేవిశ్రీ మరియు జాహ్నవి అను ఇద్దరు విద్యార్థినిలు 470మార్కులకు 465 మార్కులు మరియు ఎంఈసి గ్రూపు నందు కీర్తి అను విద్యార్థిని 500మార్కులకు 483 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమమైన ర్యాంకును సాధించారు.ఇంకా కళాశాలకు చెందిన చాలామంది విద్యార్థినీ విద్యార్థులు మార్చి నెలలో వచ్చిన మార్కుల కన్నా ఈసారి ఇంకనూ ఎక్కువ మార్కులను సాధించారు. ఇంతటి ఉన్నత మార్కులను మరియు ఉత్తీర్ణత శాతాన్ని సాధించడంలో కృషిచేసిన అధ్యాపకులందరినీ కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ప్రతి సంవత్సరం లాగే ఈసంవత్సరం కూడా అన్ని గ్రూపులలోనూ అత్యుత్తమమైన మార్కులు, ఉత్తీర్ణత శాతాన్ని సాధించడమే కాకుండా ప్రతిసారి లాగే ఈసారి కూడా ప్రతిభ అవార్డుల పట్టికలోనూ విద్యార్థులను ఎంపిక అయ్యేలా చేసి పలమనేరు లాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులను తమిళనాడు, బెంగళూరు మరియు బయట రాష్ట్రాలలో ఉన్న పేరెన్నిక గన్న యూనివర్సిటీలలో సీట్లు సాధించేలా చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న సాయి శ్రీచైతన్య జూనియర్ కళాశాల గత 11 సంవత్సరాలుగా కళాశాల యాజమాన్యమే అధ్యాపకులుగా స్థాపించిన ఈ సాయి శ్రీచైతన్య జూనియర్ కళాశాల పైన నమ్మకం ఉంచి పిల్లలను చేర్చి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకున్న తల్లితండ్రులందరికీ కళాశాల యాజమాన్యమైన ఎంవిఆర్ రెడ్డి, కిషోర్ కుమార్, ప్రమోద్ కుమార్ లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యోగా కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్






**అనంతపురం పెన్ పవర్ జూన్ 7 :** ఈశా ఫౌండేషన్ వారి సహకారం మరియు పంచాయితీ రాజ్ శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక యం.వై.ఆర్ ఫంక్షన్ హాలు నందు ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు, అనంతరం పంచాయితీరాజ్ శాఖ అధికారులు, ఉద్యోగస్తులతో కలిసి యోగా శిక్షకులచే సూచించిన యోగాసనాలను వేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ యోగా మన భారత సంస్కృతిలో భాగమని, భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన పెంచాలని, యోగా వలన మానసిక, శారీరక ధృడత్వం పెంపొందుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ, డి.యం& హెచ్.ఓ, యం.పిడి.ఓలు, డిప్యూటి యం.పిడి.ఓలు, జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఇతర పంచాయితీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం-బనక చర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి గుదిబండ

### మరో కాళేశ్వరం అవుతుంది : డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లి. పెన్ పవర్ జూన్ 7 :** అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుంది సాగు నీటి ప్రాజెక్టుల విషయం లో టిడిపి కూటమి ప్రభుత్వం వైఖరి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి విరుచుకు పడ్డారు. శనివారం వేంపల్లి లో మీడియాసమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం ప్లంజ్ పూల్ మరమ్మత్తులకు రు 300 కోట్లు విడుదల చేయని కారణంగా శ్రీశైలం డ్యాం ప్రమాదపు అంచుల్లో వుంది అన్నారు. రెండు సంవత్సరాలలో రు 15,000 కోట్లు ఖర్చు పెడితే పెండింగ్ లో ఉన్న వెలిగొండ, తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా, అన్నమయ్య, ఫించా, ఝరికోన లాంటి ప్రాజెక్టులన్నీ పూర్తి అయి రాష్ట్రం సస్య శ్యామల మవుతుంది. నిధులు లేని కారణంగా వీటిలో కొన్ని ఎక్కడ చేసిన గొంగళి అక్కడే అన్న చందంగా,మరికొన్ని నత్తకు నడక నేర్పుతూ వున్నాయి. ఈ నేపథ్యంలో రు 81900 కోట్లతో పోలవరం - బనక చర్ల ప్రాజెక్టు కోసం టెండర్లు పిలవాలని చంద్ర బాబు ప్రభుత్వం తహ తహ లాడడం విడ్డూరం.

ఇందులో 10 లిఫ్టులు వుంటాయి.3 టన్నెల్లు వుంటాయి.టన్నెల్ పొడవు 38.01 కిలోమీటర్లు.4000 మెగా వాట్ల విద్యుత్ అవసరం.47,900 ఎకరాల భూమి సేకరించాలి.ఇందులో 17000 ఎకరాలు అటవీ భూమి. 3 దశల్లో చేపడుతారట.మొదటి దశలో పోలవరం నుండిప్రకాశం బ్యారేజి వరకు,రెండవ దశలో ప్రకాశం బ్యారేజి నుండి బొల్లా పల్లి రిజర్వాయర్ వరకు,మూడవ దశలో బొల్లా పల్లి రిజర్వాయర్ నుంచి బనక చర్ల వరకు అట. ఖర్చుకు సంబంధించి 50 శాతం అనగా రూ.40950 కోట్లు ప్రపంచ బ్యాంకు,తదితర అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి అప్పు. 20 శాతం అనగా రు 16380 కోట్లు కాంట్రాక్టర్ ముందు భరించి తర్వాత రైతుల నుండి రాబట్టు కోవాలట. 20 శాతం కేంద్రం,10 శాతం రాష్ట్రం భరిస్తాయట. ఈ ప్రాజెక్టుకు ఇప్పటివరకు పర్యావరణ, అటవీ,వన్య ప్రాణి సంరక్షణ శాఖ,కేంద్ర జల సంఘం,కృష్ణా నదీ యాజమాన్య బోర్డు,గోదావరి నది యాజమాన్య బోర్డు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేవు. అయినప్పటికీ టెండర్లు పిలవాలని చంద్ర బాబు ప్రభుత్వం నిర్ణయించడం విడ్డూరం. ఈ తొందరంతా కమీషన్ల కక్కుర్తి కోసమే. పోలవరం - బనక చర్ల మరో కాళేశ్వరం అవుతుంది.ఇది విఫల ప్రయోగం. ఇప్పటికే రాష్ట్రం అప్పుల కుప్ప అయింది.ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం శాశ్వతంగా అప్పుల ఊబిలో కూరుకుపోవడం తథ్యం.ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంటే ముందు పెండింగ్ లో ఉన్న వెలిగొండ,గాలేరు నగరి, హంద్రీ నీవా,తెలుగు గంగ,అన్నమయ్య తదితర ప్రాజె క్టులకు నిధులు కేటాయించి పూర్తి చేసి తర్వాత పోలవరం - బనక చర్ల లాంటి ప్రయోగాలు చేయాలని తులసి రెడ్డి టిడిపి కూటమి ప్రభుత్వానికి సూచించారు.

## వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు ప్రారంభం





**తిరుపతి పెన్ పవర్ జూన్ 7 :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు రుక్మిణి, సత్యభామ సమేత కృష్ణస్వామివారు పద్మసరోవరంలో తెప్పపై మూడు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, నిర్వహించారు. మధ్యాహ్నం 03.00 నుండి 4.30 గంటల వరకు కృష్ణస్వామివారి ముఖ మండపంలో కృష్ణస్వామివారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులోభాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6.30 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.15 గంటల వరకు తెప్పోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం కృష్ణస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి ఇతర ఆధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తికి చెందిన ఇద్దరు చిన్నారులు మృతి





**శ్రీకాళహస్తి /పెన్ పవర్/ ప్రతినిధి /జూన్ 7 :** శ్రీకాళహస్తి బహుదూర్ పేట, సాలిపేటకు చెందిన లిఖిత్ (14) నందిని (7) చిన్నారులు శనివారం పెళ్లకూరు (మం) కలవకూరు డ్యామ్లో ఈతకు వెళ్లి మృతి చెందారు. బంధువులతో కలిసి సరదాగా పిక్నిక్ లాగా వెళ్లారు. నందిని, లిఖిత్, జ్యోతి, లక్ష్మి కుమారులతో పాటు మరో నలుగురు నీటిలోకి దిగారు. లోతు ఎక్కువగా ఉండడంతో నీటిలో చిక్కుకున్నారు. గమనించిన స్థానికులు మిగతా వారిని కాపాడారు. వీరిని శ్రీకాళహస్తి హాస్పిటల్కి తరలించారు.

## డోన్‌లో పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**(3వ పేజీ తరువాయి)** ఏదైనా అవాంఛనీయ సంఘటనలు, సభలు, సమావేశాలు, ట్రాఫిక్ వంటి సమస్యలను డ్రోన్‌ల ద్వారా పరిష్కరిస్తున్నామన్నారు. చిన్న వీధులు, స్ట్రీట్‌లలో నేరస్తులను పట్టుకోవడానికి కూడా డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కూటమి ప్రభుత్వంలో గత ఏడాదికాలంగా ప్రజలు ప్రశాంతంగా బతికేలా పనిచేస్తున్న పోలీసులు పని చేస్తున్నారని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు.

## మహానందిలో 2వేల మందితో యోగాంధ్ర కార్యక్రమాలు



**(3వ పేజీ తరువాయి)** పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో మూడు కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహానంది ఆలయ ప్రాంగణంలో ఎంత పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు రామచంద్ర మిషన్ యోగా గురువు ఆషా, బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధ చక్రాసనం, శలభాసనము, ఉష్టాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమములో మహానంది దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, పలువురు జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, సేవకులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, సత్యసాయి ధ్యాన మండలి సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు, యాత్రికులు తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

### షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కోసం

## అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

**(3వ పేజీ తరువాయి)** కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 11వ తేదీన వివిధ మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రారంభోత్సవాలు చేయాలన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా మంజూరులు ఇచ్చి ప్రారంభోత్సవాలు చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, పీఆర్, ఇంజనీరింగ్, ఇతర శాఖల వారు మౌలిక సదుపాయాల ప్రారంభోత్సవంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పలు రకాల ఆస్తులను కూడా పంపిణీ చేయాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలోని గ్రామాలలో ఫారంపాండ్లు, ఇతర అభివృద్ధి పనులు ప్రారంభించాలని, ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు మీ నియోజకవర్గ స్థాయిలో మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, నియోజకవర్గ స్థాయిలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 12వ తేదీ సాయంత్రం 5 నుంచి 8:30 వరకు అమరావతిలో ఒక కార్యక్రమం ఉంటుందని, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు అందులో పాల్గొనాలని, ఈ విషయం వారికి తెలియజేయాలన్నారు. జిల్లా అధికారులు టీం అప్రోచ్‌తో సమన్వయం చేసుకొని ఆయా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు మండల స్థాయి అధికారులు సంపూర్ణ సహకారాన్ని అందించాలని ఆదేశించారు.

## హనుమంత వాహనంపై శ్రీ గోవిందరాజస్వామి వైభవం





**(3వ పేజీ తరువాయి)** వసంతోత్సవం వైభవంగా జరగనుంది. అనంతరం శ్రీవారు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరిస్తారు. రాత్రి 7 గంటలకు గజ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటి ఈవో శ్రీమతి వి.ఆర్.శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, భక్తులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అలిపిరి టోల్ ప్లాజా సెంటర్‌ను తీర్చిదిద్దాలి



(3వ పేజీ తరువాయి) కాలినడకన వెళ్లే భక్తులకు అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో రోజుకు సరాసరి 5,000 టోకెన్లు జారీ చేస్తున్నామన్నారు. అలిపిరిలో పటిష్టంగా టోకెన్ల జారీ యంత్రాంగం, భక్తులకు సౌకర్యవంతంగా రవాణా సౌకర్యం, భద్రతా ఉందని ఈవో తెలిపారు. శ్రీనివాస మంగా పురంలో టోకెన్లు జారీ చేసేందుకు ఆర్కియాలజీ శాఖ అనుమతులు రాగానే అక్కడ టోకెన్లు జారీ చేస్తామన్నారు. కాలినడకన శ్రీవారి మెట్టుకు వెళ్లేందుకు భూదేవి కాంప్లెక్స్ లో టోకెన్లు పొందేందుకు వచ్చిన భక్తులతో టిటిడి ఈవో మాట్లాడారు. దివ్యదర్శనం భక్తులకు టోకెన్లు జారిలో ఏదైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడుగగా, భక్తులు సంతృప్తిని వ్యక్తం చేశారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో సమీక్ష అనంతరం టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు ఉన్నతాధికారులతో కలసి అలిపిరి టోల్ ప్లాజా సెంటర్ ను పరిశీలించారు. లగేజీ స్కానింగ్ కేంద్రంలోని అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. అనంతరం భూదేవి కాంప్లెక్స్ లో దివ్య దర్శనం టోకెన్లు జారీని పరిశీలించి, భక్తులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవో వి.వీరబ్రహ్మం, సివిఅండ్ ఎస్వో మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, సిఈ టివి సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

### ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

(3వ పేజీ తరువాయి) చేపట్టారు. సాయంత్రం 5.30 నుండి రాత్రి 6.30 గంటల వరకు ఊంజల్‌సేవ ఘనంగా జరుగనుంది. బ్రహ్మోత్సవాల్లో మొదటిదైన పెద్దశేష వాహన సేవ రాత్రి 7.00 నుండి 8.00 గంటల వరకు వైభవంగా జరుగనుంది.

**భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున పుష్పాలంకరణలు :**

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, విద్యుత్ దీపాలంకరణలు రూపొందించారు. భక్తులకు వేసవిలో ఇబ్బంది లేకుండా చలువ పందిళ్లు, తాగునీరు, మజ్జిగ, అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రథమ చికిత్స కేంద్రం, ఆయుర్వేద వైద్యశాల తదితర కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డెప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవ రాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఏవీఎస్వో సతీష్ కుమార్ ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జూన్ 09న ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు , పెన్ పవర్ జూన్,07 :** జూన్ 09వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు :** అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## మన జీవితంలో ఏదైనా తప్పు జరిగినప్పుడు, దానిని ఒక అవకాశంగా మార్చుకునే సమర్థత మనకు ఉందా?

ఇలాంటి దృష్టికోణం... పెన్ పవర్ కృష్ణారెడ్డి సమ్మిరెడ్డి



**కడప పెన్ పవర్ జూన్ 7 :** ఒకరోజు ఒక రైతు యొక్క ఎద్దు బావిలో పడిపోయింది. ఎద్దు గంటల తరబడి బిగ్గరగా రంకెలు వేస్తూ, వేదన పడుతూ ఉంది. అది విన్న రైతు దానిని ఎలా బయటకు తీయాలా అని చాలాసేపు ఆలోచించాడు. కానీ ఎద్దును బయటకి తీసే మార్గం అతనికి కనిపించలేదు. చివరకి, ఆ ఎద్దు చాలా ముసలిదైపోయింది కాబట్టి, దానిని రక్షించడం వల్ల ఏమీ ప్రయోజనం లేదని, ఆ బావిలోనే దానిని పాతిపెట్టాలని నిర్ణయించుకున్నాడు. రైతు తన ఇరుగు పొరుగువారినందరినీ సహాయం కోసం పిలిచాడు. అందరూ పారలు తీసుకుని బావిలో మట్టి పోయడం ప్రారంభించారు. ఎద్దుకు ఏం జరుగుతోందో అర్థం అయ్యి, గట్టిగా అరుస్తూ, రంకెలు వేయడం మొదలుపెట్టింది. కానీ కాసేపటికి ఆశ్చర్యకరంగా, అకస్మాత్తుగా నిశ్శబ్దంగా అయిపోయింది.

అందరూ మౌనంగా బావిలో మట్టిని పోస్తూనే ఉన్నారు. రైతు బావిలోకి తొంగిచూసి, ఒక్కసారిగా ఆశ్చర్యపోయాడు. ఆ ఎద్దు చాలా ఆశ్చర్యకరంగా, తన వీపుపై పడిన మట్టిని తన కదలికలతో క్రిందపడేలా చేస్తోంది, ఆ క్రింద పడిన మట్టి మీద ఒక అడుగు వేసి పైకి ఎక్కుతోంది. రైతు, ఇరుగు పొరుగువారు తమ గడ్డపారలతో మట్టిని ఎద్దుపై వేస్తున్నకొద్దీ, అది దానిని క్రింద పడేసి, ఆ మట్టి కుప్పపైకి ఎక్కుతోంది. అలా పైకి ఎక్కుతూ, కాసేపటికి, అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ, ఎద్దు బావి అంచుకు చేరుకుంది, వెంటనే బయటకు దూకేసింది. మిత్రులారా, మన జీవితంలో కూడా చాలా రకాలుగా మనపై బురద జల్లేవారుంటారు .... ఉదాహరణకు, మనల్నిముందుకు వెళ్లనీయకుండా ఎవరైనా అనవసరంగా విమర్శించవచ్చు. ఎవరైనా మన విజయం చూసి అసూయపడవచ్చు, ఏ కారణం లేకుండా మన గురించి చెడుగా మాట్లాడవచ్చు. అటువంటి పరిస్థితిలో, మనం నిరాశ, నిస్సహాయతల బావిలో ఉండిపోతాం, లేదా ఆ ఎద్దు నేర్చుకున్నట్లుగానే, అన్ని రకాల విమర్శలను ధైర్యంగా ఎదుర్కొని, వాటిని ఒక అవకాశంగా మార్చుకునే సమర్థతను మనం పెంచుకుంటాం! అప్పుడు జీవితపు వర్ణాలు పూర్తిగా పరివర్తన చెందుతాయి. మనం బాధలను అంగీకరించడం నేర్చుకుంటే, వాటి ప్రయోజనం ఏమిటో మనం అర్థం చేసుకోగలుగుతాం.

**దాజీజి**

## 11న శంకుస్థాపనలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**



**తిరుపతి, పెన్ పవర్ జూన్07 :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం విజయవాడ నుండి వర్చువల్‌గా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను, జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను లాంచింగ్ చేయనున్నారని ర్యాండంగా ముఖ్యమంత్రి మాట్లాడే అవకాశం ఉన్నందున జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో నియోజక వర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ల నందు సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యే, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, సచివాలయ సిబ్బంది, నియోజక వర్గ అధికారులు పూర్తి అవగాహనతో విజన్ డాక్యుమెంట్ 2047 పై పూర్తి సమాచారంతో హాజరు కావాల్సి ఉంటుందని, జూన్11న పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాల శంఖు స్థాపనలు, ప్రారంభోత్సవాలు ప్రజా ప్రతినిధులతో చేపట్టాలి, యోగాంధ్ర కార్యక్రమాలు రెట్టించిన ఉత్సాహంతో మరింతగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ జెసి శుభం బన్సల్,తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి మౌర్య, డిఆర్ఓ నరసింహులు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తాసిల్దారులు సంక్షేమ మరియు డెవలప్మెంటల్ శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ నియోజక వర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్లు పూర్తిస్థాయిలో ఉండాలని, పూర్తి సమాచారంతో హాజరు కావాలని, సంబంధిత నియోజక వర్గ ఎంఎల్ఏ, ప్రజా ప్రతినిధులు, నియోజక వర్గ ప్రత్యేక అధికారి, నియోజక వర్గ అధికారులు హాజరు కావాలని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి విజయవాడ నుండి నియోజక వర్గ, జిల్లా యాక్షన్ ప్లాన్ యూనిట్ల వర్చువల్ లాంచింగ్ చేయనున్నారని, ఈ నేపథ్యంలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో మరియు నగరి నియోజకవర్గం సంబంధిత అధికారులు వారి నియోజకవర్గానికి సంబంధించిన విజన్ డాక్యుమెంట్ 2047 పూర్తి వివరాలతో సిద్ధంగా అందుబాటులో ఉంచుకోవాలని, జిల్లా ప్రధాన కేంద్రం నుండి ఇన్చార్జి మంత్రివర్యులు మరియు రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్, ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లా అధికారులు జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు వర్చువల్ గా హాజరుకానున్నరని తెలిపారు. అలాగే ఈనెల జూన్ 11వ తేదీన గడచిన ఒక సంవత్సరంలో వివిధ శాఖలలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న వాటిని, శంకుస్థాపనకు సిద్ధంగా ఉన్న వాటి వివరాలను సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యేలకు అధికారులు తెలిపి వాటి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు పెద్ద ఎత్తున జరపాలని, అందుకొరకు సంక్షేమ మరియు అభివృద్ధి శాఖల అధికారులు నివేదికలు సిద్ధం చేసుకోవాలని పండుగ వాతావరణం లో ఈ కార్యక్రమం జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈనెల జూన్ 21న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025 నెలపాటు వివిధ యోగ అవగాహన కార్యక్రమాలను రాష్ట్ర మొత్తం ప్రణాళిక బద్ధంగా నిర్వహించడానికి ఆదేశించిన నేపథ్యంలో రేపు ఆదివారం డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించే సీనియర్ సిటిజన్స్ యోగా కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ఈనెల 9న సోమవారం జిల్లాలోని అన్ని గ్రామాలలో మండలాలలో డివిజన్లో జిల్లా ప్రధాన కేంద్రంలో మాస్ ర్యాలీలు పక్కాగా నిర్వహించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఆర్ఐఓ యోగ పై విద్యార్థిని విద్యార్థులకు పలు రకాల కాంపిటీషన్స్ నిర్వహణ వంటి వాటిపై శ్రద్ధ వహించాలని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్లు ఇంకా సుమారు లక్ష వరకు పెండింగ్ ఉన్నాయని, ప్రజలకు మరింత అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు సూచించారు.

## బనగానపల్లె బైపాస్ నిర్మాణంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష





**బనగానపల్లి పెన్ పవర్ జూన్ 7 :** బనగానపల్లె బైపాస్ నిర్మాణంతో బనగానపల్లె పట్టణం రూపు రేఖలు మారిపోతాయని రాష్ట్ర రోడ్లు&భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.. బైపాస్ నిర్మాణం బనగానపల్లె అభివృద్ధికి.. ఇది ఎంతగానో దోహదపడుతుందని కాబట్టి రైతులందరూ సంపూర్ణ సహకారం అందించి పనులు సజావుగా జరిగేలా తోడ్పాటునివ్వాలని మంత్రి రైతులను కోరారు.. నేడు బనగానపల్లె బైపాస్ నిర్మాణం గురించి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బైపాస్ నిర్మాణంతో భూములు కోల్పోతున్న రైతులతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖాముఖి చర్చించారు.. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆర్అండ్‌బి శాఖ ఉన్నతాధికారులు పాల్గొని రైతులకు ఉన్న సమస్యలను మంత్రి సమక్షంలో నివృత్తి చేయడం జరిగింది. బనగానపల్లె పట్టణ అభివృద్ధికి బైపాస్ నిర్మాణం ఎంతో దోహదం చేస్తుందని, కాబట్టి బైపాస్ నిర్మాణానికి నిర్మాణానికి రైతులందరూ సంపూర్ణ సహకారం అందించి పనులు సజావుగా జరిగేలా తోడ్పాటు ఇవ్వాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి రైతులను కోరడం జరిగింది.. బైపాస్ నిర్మాణంతో భూములు కోల్పోతున్న రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు సకాలంలో చెల్లించేలా కృషి చేస్తానని, రైతులకు మంత్రి భరోసా ఇవ్వడం జరిగింది. బైపాస్ ఫేస్ 1 పనుల్లో భాగంగా బనగానపల్లె మరియు బత్తలూరిపాడు రైతులతో బైపాస్ నిర్మాణం గురించి, వారికి ఉన్న సమస్యల గురించి చర్చించి.. అధికారుల సమక్షంలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది.

## పెద్దశేష వాహనంపై వైకుంఠనాధుడి అలంకారంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి



**తిరుమల పెన్ పవర్ జూన్ 7 :** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శనివారం రాత్రి పెద్దశేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వైకుంఠనాధుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. ఆదిశేషుడు తన పడగ నీడలో స్వామివారిని సేవిస్తూ పాన్పుగా దాస్యభక్తిని చాటుతున్నాడు. ఆదిశేషుడు శ్రీహరికి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడుగా, ద్వాపరంలో బలరాముడుగా శ్రీమన్నారాయణుడికి మిక్కిలి సన్నిహితంగా ఉన్నవాడు శేషుడు. ఈయన శ్రీభూదేవి సహితుడైన శ్రీవేంకటేశ్వరుని వహిస్తూ తొలిరోజు భక్తులకు దర్శనమిచ్చారు. వాహన సేవలో డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈఓ శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో విక్రమ్ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 7 :** రాష్ట్ర వ్యాప్తంగా శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ ఫలితాల్లో నాయుడుపేట పట్టణంలోని విక్రం జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి విజయభేరి మ్రోగించారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో కె. మాన్య 465 మార్కులతో నాయుడుపేట పట్టణ ప్రథమ స్థానం సాధించారు. వి. కావ్య శ్రీ 464 మార్కులతో టౌన్ లో ద్వితీయ స్థానం సాధించింది.అలాగే పి.నిత్యశ్రీ 462,ఎన్.సుమంత్ 462, పి.సాయి శివప్రియ 461,ఎం.ముని భావన 460,వి.సుచిత్ర 460, ఎస్.రోషిని ప్రియ 460,ఎం. భవ్యశ్రీ 460 మార్కులు సాధించారు.బైపీసీ గ్రూపులో ఎం. నిషా 429 షేక్ సమీరా 426 మార్కులతో కళాశాల ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారు.ఎంఈసి గ్రూపులో షేక్ అబూ ఖలీద్ 325 మార్కులు సాధించగా సీఈసీ గ్రూపులో షేక్ అలియా 442 టి. సుచిత్ర 419 మార్కులతో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులతో ఘన విజయం సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు జలదంకి విజయ బాబు రెడ్డి కామిరెడ్డి,సుబ్బారెడ్డి,ముత్యాల సంఘమిత్ర,అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## 11న రాజీవ్ మార్గ్‌లో "పాత్రికేయులకు యోగా శిక్షణ"..!!

**- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**



**కడప, పెన్ పవర్ జూన్ 7 :** కడపలోని రాజీవ్ పార్కు ఎదురుగా రాజీవ్ మార్గ్ లో ఈ నెల 11వ తేదీన నిర్వహించే యోగా కార్యక్రమంలో ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. "యోగాంధ్ర- 2025" మాసోత్సవాల్లో భాగంగా.. మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు జరిగే యోగా శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేకించి జూన్ 11వ తేదీ బుధవారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, డెస్క్ జర్నలిస్టులకు యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు సంబంధించిన జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు హాజరై.. అంతర్జాతీయ యోగా మాసోత్సవ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ప్రతిఒక్కరూ యోగా ఆవశ్యకతను తెలుసుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కలెక్టర్ ఆ ప్రకటనలో అన్నారు.

## మధు, శ్రీవాణి కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**పలమనేరు జూన్ 7 ,(పెన్ పవర్) :** 2025 మేలో జరిగిన ఇంటర్ ఇంప్రూమెంట్ ప్రథమ సంవత్సర ఫరీక్షా ఫలితాలలో మధు మరియు శ్రీవాణి కళాశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని కళాశాల చైర్మన్ కే. కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు.ఈ ఫలితాలలో ఎంపీసీ గ్రూప్ నందు 470మార్కులకు గాను సానియా 465, రిజ్వాన 464,సుచరిత 463,యశశ్రీ 463,తస్లిం 462, సుమంత్ 461, మంజుశ్రీ 460, అభిబఫర్వీం 460, బైపీసీ గ్రూపు నందు 440 మార్కులకు సమీరా 434, సాజియా 432, సిఈసి గ్రూప్ నందు 500 మార్కులకు ప్రీతి 490, ఫాతిమా 489,తేజశ్రీ 482, కుసుమ 480, నిజాం 460, ఎంఇసి గ్రూపు నందు కవిత 486,కాజల్ 480, యమునా 460మార్కులు సాధించారు.ఈ ఫలితాలలో ప్రథమ సంవత్సరంలో 400 పైగా 107 మంది విద్యార్థులు సాధించారు. ఇంతటి విజయానికి కారకులైనటువంటి విద్యార్థులను తల్లిదండ్రులను అధ్యాపక బృందమును కళాశాల ప్రిన్సిపాల్ సిపి.శ్రీవాణి అభినందించారు.

## శ్రీకాళహస్తిలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**శ్రీ కాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి /జూన్ 7 :** శ్రీకాళహస్తిలో శనివారం ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ పండుగ విశిష్టతను మత గురువులు తెలిపారు. బక్రీద్ వేడుకలలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. మైనార్టీల సంక్షేమార్థం కూటమి ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టిందని ఆయన స్పష్టం చేశారు.

## జూన్ 12 నాటికి పుస్తకాల పంపిణీ : ఎంఈఓ



**శ్రీకాళహస్తి /పెన్ పవర్ /ప్రతినిధి /జూన్ 7 :** శ్రీకాళహస్తి మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు ఇప్పటికే పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తయినట్లు ఎంఈఓ బాలయ్య తెలిపారు. 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' పథకం కింద ఈ పాఠ్యపుస్తకాల పంపిణీ జరిగిందన్నారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు పుస్తకాలు అందేలా ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు.

## హెూటల్స్ సమస్యలపై స్పందించిన టిడిపి పొలిట్ బ్యూరో అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి



**కడప పెన్ పవర్ జూన్ 7 :** కడప నగరంలోని హెూటల్ అసోసియేషన్ సభ్యుల వినతిపై స్పందనగా, వ్యాపార నిర్వహణలో ఎదురవుతున్న వివిధ సమస్యలు సహా, హెూటల్ టైమింగ్స్ విషయంలో కొద్దిగా సడలింపు ఇవ్వాలన్న అంశంపై హెూటల్ అసోసియేషన్ తరఫున అందిన వినతిపత్రాన్ని పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు ఈరోజు ఎస్పీ గారికి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సానుకూలంగా స్పందించడంతో, హెూటల్ వ్యాపారుల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కలిగే అవకాశాలు ఉన్నాయి.

# ఎస్ఐ వాహనాలు తనిఖీ




**దొరవారిసాత్రం, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 7 :** తిరుపతి జిల్లా దొరవారి సత్రం యస్ ఐ రైల్వే గేట్ దగ్గర దొరవారి సత్రం నుండి పూలతోట వెళ్లే రోడ్డులో వాహనాలు తనిఖీ చేపట్టారు. బైకులకు లైసెన్సులు,హెలిమెంట్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు,ట్రాక్టర్లు వాటికి డ్రైవర్ లైసెన్సులు రోడ్ పొల్యూషన్ లు దొరవారి సత్రం ఎస్సై అజయ్ కుమార్ ప్రతి వాహనాన్ని తనిఖీ చేసారు.ప్రతి డ్రైవర్‌కు లైసెన్స్ ఉండాలని హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్కరూ పద్ధతుల్ని పాటించాలని చెప్పారు ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని వివరించారు.

# దాగుడుమూతలు దండాకోర్...

### దిలీప్ దండకాల దండయాత్ర...

### మట్టిని మారుస్తూ మాణిక్యాలు పోగేస్తున్నాడు...



**ఓజిలి, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 7 :** తిరుపతి జిల్లా, ఓజిలి మండలం, మనవాలి గ్రామానికి వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న దిలీప్ తనను తానే చక్రవర్తిగా ప్రకటించు కుని చక్రం తిప్పుతున్నాడు. ఓజిలి రెవెన్యూ కార్యాలయంలో అంతా తానై వ్యవహరిస్తూ అటు, ఉన్నత అధికారులతో ఇటు, రైతులతో దాగుడుమూతలు ఆడుతున్నాడు. పచ్చ నోటు రెపరెపలాడిస్తే చాలు తిమ్మిని బమ్మిని బమ్మిని తిమ్మిని చేయగల సమర్థుడు. గ్రామాన్ని గాలికి వదిలేసి ఈయన మాత్రం కాసుల గలగల శబ్దాన్ని హాయిగా ఆస్వాదిస్తున్నాడు. న్యాయం కోసం కార్యాలయానికి వచ్చిన అభాగ్యులతో దుర్యోధనుడు, వలె దురుసుగా ప్రవర్తిస్తున్నాడు. గతంలో తన పక్కింట్లో ఉన్న పోలీస్ అధికారితో దోస్తీ ఏర్పడడంతో మనవాలి గ్రామంలో, 8 ఎకరాలకు డి, పట్టా ఇప్పించిన ప్రబుద్ధుడు. గవర్నమెంట్ అధికారిగా పనిచేస్తున్న వ్యక్తికి డి పట్టా ఇవ్వడమేమిటో విడ్డూరంగా ఉంది. ఆ పోలీస్ అధికారి ఏమో 5 ఎకరాలలో జామాయిల్ చెట్లను వేసుకొని ఏపుగా పెంచుతున్నాడు. ఇకనైనా ఉన్నతాధికారులు దిలీప్ తిప్పుతున్న చక్రానికి గాలి తీస్తారో లేదో అంటూ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## పలు దొంగతనం కేసుల్లో ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసిన దొరవారిసత్రం పోలీసులు



**దొరవారిసాత్రం, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 7 :** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం లోని నెలబల్లి, కృష్ణాపురం, తల్లంపాడు గ్రామాలలో మరియు ఓజిలి మండలంలోని కురుగొండ, చిలుకూరు మండలంలోని వేళ్ళ గ్రామాలలో పలు గుడి మరియు ఇళ్లలో దొంగతనాలు చేసిన ఇద్దరు ముద్దాయిలను క్షుణ్ణంగా దర్యాప్తు చేసి ఇద్దరు ముద్దాయిలను తల్లంపాడు టోల్ ప్లాజా వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి దొంగ సొత్తును స్వాధీనపరుచుకున్న ఎస్సై అజయ్ కుమార్. సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో దార ప్రసన్నకుమార్ పై 13 కేసులునమోదు అయి ఉన్నాయని, ముద్దాయిల వద్ద నుండి 24 గ్రాముల బంగారం మరియు మూడు వేల రూపాయలు డబ్బును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో ముగిసిన బక్రీద్ పర్వదిన వేడుకలు

### ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజులలో పాల్గొన్న ముస్లిం పెద్దలు పిల్లలు





**కొమరోలు పెన్ పవర్ జూన్ 7 :** కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో శనివారం బక్రీద్ పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో ఘనంగా జరిగాయి. త్యాగనిరతికి పేరుగాంచిన బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లింలు జరుపుకున్నారు .శనివారం ఉదయం 8 గంటలకు ముస్లిం పెద్దలు పిల్లలు ఆయా గ్రామాలలోని మసీదుల వద్దకు చేరి అక్కడి నుంచి ర్యాలీగా తక్బీర్ జపిస్తూ గ్రామాల వెలుపల గల ఈద్గాల వద్దకు చేరుకున్నారు. అక్కడ మత పెద్దలు ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజులు జరిగాయి కొమరోలు కు దక్షిణా వైపున గల వెంకటేశ్వర స్వామి ఆలయానికి సమీపంలో గల ఈద్గా వద్దకు చేరుకున్న ముస్లింలు అక్కడ సామూహిక నమాజు లో పాల్గొన్నారు. ఆ సందర్భంగా నమాజులలో పాల్గొన్న వందలాదిమంది ముస్లిం పెద్దలు, పిల్లలకు తాగునీటి సౌకర్యం ,వజూ చేసేందుకు నీటి సౌకర్యం కల్పించారు . ఎండ తీవ్రత అధికంగా ఉన్నందువల్ల షామియానాలను ఏర్పాటు చేశారు .రెండు రకాతుల ఈదుల్ ఆజా వాజిబ్ నమాజు అనంతరం కొమరోలు లోని జామియా మసీదు పేస్ ఇమామ్ షఫీ ఉల్లా బక్రీదు పండుగ ప్రాముఖ్యతను అల్లా ఆదేశాల మేరకు హజ్రత్ ఇబ్రహీం తన ఏకైక కుమారుడు ఇస్మాయిల్ ను బలి ఇవ్వటానికి సిద్ధపడటం, ఆయన త్యాగానికి సంతృప్తి చెందిన అల్లా ఇస్మాయిల్ స్థానంలో గొర్రె పిల్లను ఏర్పాటు చేయటం తదితర ఘట్టాలను , మహమ్మద్ ప్రవక్త బోధనలను విపులంగా వివరించారు. దువా అనంతరం ముస్లింలు పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు .అనంతరం దానధర్మాలు చేస్తూ ఇళ్లకు చేరుకున్నారు. మహిళలు, బాలికలు ఇళ్ల వద్దనే జట్లుగా ఏర్పడి నమాజులు చేసుకున్నారు. మండలంలోని అల్లినగరం , రెడ్డిచర్ల, పోసుపల్లి ,ఎడమ కళ్ళు, ముక్తాపురం ,రాజుపాలెం, దద్దవాడ, నల్లగుంట్ల,,హనుమంతురాయినపల్లి తదితర గ్రామాలలో ముస్లింలు బక్రీద్ పర్వదిన వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

## బనగానపల్లెలో పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి





**బనగానపల్లి పెన్ పవర్ జూన్ 7 :** బనగానపల్లె పట్టణంలోని పాత బస్టాండ్ వీధిలో డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. డ్రైనేజ్ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి. ఈ సందర్భంగా డ్రైనేజీ నిర్మాణంలో అధికారులకు పలు సూచనలు, సలహాలు చేసిన మంత్రి. బనగానపల్లి పట్టణంలో ముస్లిం సోదరుల కోసం చేపట్టిన షాది ఖానా భవన నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. షాది ఖానా భవనం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# వైద్యవిభాగం,పోలీస్ స్టేషన్‌లో పౌరుడి హక్కులు

**కడప పెన్ పవర్ జూన్ 7 :** పోలీస్ స్టేషన్‌కు వెళ్లినప్పుడు లేదా పోలీసులు మిమ్మల్ని సంప్రదించినప్పుడు ప్రతి పౌరుడికి కొన్ని ప్రాథమిక హక్కులు ఉంటాయి. వాటిలో కొన్ని ముఖ్యమైనవి ఇక్కడ ఉన్నాయి:

మీరు ఎందుకు ప్రశ్నిస్తున్నారో తెలుసుకునే హక్కు: పోలీసులు మిమ్మల్ని ఎందుకు పిలిచారో లేదా ప్రశ్నిస్తున్నారో ఖచ్చితంగా తెలుసుకోవడానికి మీకు హక్కు ఉంది. మౌనంగా ఉండే హక్కు: మీరు చెప్పే ప్రతిదీ మిమ్మల్ని వ్యతిరేకంగా ఉపయోగించవచ్చని గుర్తుంచుకోండి. కాబట్టి, మీరు ఏమీ మాట్లాడకూడదని నిర్ణయించుకునే హక్కు మీకు ఉంది. అయితే, మీ పేరు మరియు చిరునామా వంటి ప్రాథమిక సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. న్యాయవాదిని సంప్రదించే హక్కు: మిమ్మల్ని అరెస్టు చేసినట్లయితే లేదా తీవ్రమైన నేరం గురించి ప్రశ్నిస్తున్నట్లయితే, మీరు న్యాయవాదిని సంప్రదించడానికి మరియు అతని సలహా పొందడానికి హక్కు ఉంది. మీ స్వంత న్యాయవాదిని నియమించుకోలేకపోతే, మీకు ప్రభుత్వ న్యాయ సహాయం అందించబడుతుంది.

అరెస్టు వారెంట్ చూడమని అడిగే హక్కు: మిమ్మల్ని అరెస్టు చేయడానికి పోలీసులు వస్తే, అరెస్టు వారెంట్ చూడమని అడిగే హక్కు మీకు ఉంది (కొన్ని నిర్దిష్ట పరిస్థితులలో వారెంట్ అవసరం లేదు). మర్యాదపూర్వకంగా చూడబడే హక్కు: పోలీసులు మిమ్మల్ని మర్యాదగా చూడాలి మరియు దుర్భాషలాడకూడదు లేదా హింసించకూడదు. వైద్య సహాయం పొందే హక్కు: మీకు గాయాలు ఉంటే లేదా అనారోగ్యంగా ఉంటే, వైద్య సహాయం పొందడానికి మీకు హక్కు ఉంది. కుటుంబ సభ్యులకు లేదా స్నేహితులకు తెలియజేసే హక్కు: మిమ్మల్ని అరెస్టు చేసినట్లయితే, మీ కుటుంబ సభ్యులకు లేదా స్నేహితులకు తెలియజేయమని పోలీసులను అడగడానికి మీకు హక్కు ఉంది. మహిళా పోలీసు అధికారి ఉండే హక్కు: మీరు మహిళ అయితే మరియు మిమ్మల్ని మహిళా పోలీసు అధికారి ప్రశ్నించాలని లేదా సోదా చేయాలని మీరు కోరుకుంటే, ఆ హక్కు మీకు ఉంటుంది (అన్ని సమయాల్లో అందుబాటులో ఉండకపోవచ్చు). ఫిర్యాదు చేసే హక్కు: పోలీసుల ప్రవర్తన మీకు సరిగా అనిపించకపోతే, మీరు ఉన్నతాధికారులకు లేదా సంబంధిత శాఖకు ఫిర్యాదు చేయవచ్చు.

**పోలీస్ స్టేషన్ మరియు కోర్టులో నిందితుల హక్కులు :**

నేరం చేసినట్లు ఆరోపించబడిన వ్యక్తికి పోలీస్ స్టేషన్ మరియు కోర్టులో అనేక హక్కులు ఉంటాయి. ఈ హక్కులు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా మరియు న్యాయమైన విచారణ జరిగేలా చూడటానికి ఉద్దేశించబడ్డాయి.

**వాటిలో కొన్ని ముఖ్యమైనవి:**

పోలీస్ స్టేషన్‌లో నిందితుల హక్కులు (పైన పేర్కొన్న వాటితో పాటు). అరెస్టు కారణాలు తెలుసుకునే హక్కు: మిమ్మల్ని ఎందుకు అరెస్టు చేశారో స్పష్టంగా తెలుసుకోవడానికి మీకు హక్కు ఉంది. మెమో ఆఫ్ అరెస్ట్ పొందే హక్కు: అరెస్టు చేసినప్పుడు, అరెస్టు చేసిన అధికారి సంతకం మరియు తేదీతో కూడిన మెమోను పొందడానికి మీకు హక్కు ఉంది. ఇందులో మీ బంధువు లేదా స్నేహితుడు ఒకరు సాక్షిగా ఉండాలి. 24 గంటల్లో మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచే హక్కు: అరెస్టు చేసిన తర్వాత 24 గంటల్లో (ప్రయాణ సమయం మినహాయించి) మిమ్మల్ని సమీపంలోని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి. న్యాయవాదిని సంప్రదించే మరియు హాజరుపరచుకునే హక్కు: విచారణ సమయంలో మీ తరపున వాదించడానికి మీకు న్యాయవాదిని నియమించుకునే హక్కు ఉంది.మీరు ఆర్థికంగా బలహీనులైతే, మీకు ప్రభుత్వ న్యాయ సహాయం అందించబడుతుంది. వైద్య పరీక్ష చేయించుకునే హక్కు: అరెస్టు చేసిన సమయంలో లేదా తర్వాత మీకు ఏదైనా గాయాలు ఉంటే, వైద్య పరీక్ష చేయించుకునే హక్కు మీకు ఉంది. హింస లేదా బలవంతం లేకుండా ప్రశ్నించబడే హక్కు: పోలీసులు మిమ్మల్ని హింసించకూడదు లేదా బలవంతంగా సమాచారం రాబట్టకూడదు.

**కోర్టులో నిందితుల హక్కులు:**

న్యాయమైన మరియు బహిరంగ విచారణ హక్కు: మీ కేసును నిష్పక్షపాతంగా మరియు బహిరంగంగా విచారించే హక్కు మీకు ఉంది (కొన్ని ప్రత్యేక పరిస్థితులలో రహస్య విచారణ జరగవచ్చు). ఆరోపణల గురించి తెలుసుకునే హక్కు: మీపై మోపబడిన నేరం ఏమిటో స్పష్టంగా మరియు వివరంగా తెలుసుకోవడానికి మీకు హక్కు ఉంది. సాక్షులను ప్రశ్నించే హక్కు: మీపై సాక్ష్యం చెప్పే వారిని మీరు లేదా మీ న్యాయవాది క్రాస్-ఎగ్జామిన్ చేసే హక్కు ఉంది. మీ తరపున సాక్ష్యం చెప్పే హక్కు: మీ నిర్దోషిత్వాన్ని నిరూపించడానికి మీ స్వంత సాక్షులను కోర్టులో హాజరుపరచడానికి మీకు హక్కు ఉంది. సాక్ష్యాలను పరిశీలించే హక్కు: మీ కేసులో పోలీసులు లేదా ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాలను పరిశీలించడానికి మీకు హక్కు ఉంది. స్వీయ-నేరారోపణకు వ్యతిరేకంగా హక్కు: మిమ్మల్ని మీరు నేరారోపణ చేసుకునేలా బలవంతం చేయకూడదు. అప్పీల్ చేసుకునే హక్కు: దిగువ కోర్టు తీర్పు మీకు సంతృప్తికరంగా లేకపోతే, మీరు ఉన్నత న్యాయస్థానానికి అప్పీల్ చేసుకోవచ్చు. ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు: మీరు ఆర్థికంగా బలహీనులైతే న్యాయవాదిని నియమించుకోలేకపోతే, మీకు కోర్టు ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించబడుతుంది. ఈ హక్కుల గురించి తెలుసుకోవడం అవసరమైనప్పుడు వాటిని ఉపయోగించడం ప్రతి పౌరుడికి మరియు నిందితుడికి చాలా ముఖ్యం.

మీకు ఏదైనా సందేహం ఉంటే, న్యాయవాదిని సంప్రదించడం ఉత్తమం..



**సింధు.అప్పల రెడ్డి...**
**మధుసూదనా సాయి కార్డియాలజీ రీసెర్చ్ సెంటర్. కర్ణాటక**
**చైర్మన్ వైద్య విభాగం. కడప.**
**హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా.**

# నేడు కొత్త పట్టణం తీరంలో యోగాసనాలు



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 07 :** పర్యాటక ప్రాంతాలలో యోగాసనాల సాధన ద్వారా యోగాభ్యాసంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించబోతున్నట్లు ఒంగోలు ఆర్డిఓ కె.లక్ష్మి ప్రసన్న తెలిపారు. ఈనెల 8వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు కొత్తపట్నం బీచ్ ప్రాంతంలో ప్రజలు యోగాసనాలు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు శనివారం ఆమె స్థానిక అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. బీచ్ వద్ద అనువైన మూడు స్థలాలను పరిశీలించగా, వీటిలో యోగాసనాలకు ఏ స్థలం బాగుంటుందో దాన్ని గుర్తించి వెంటనే పరిశుభ్రం చేయించాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం దీనిపై మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంట జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసిల్దార్ మధు సూదన్ రావు, కొత్తపట్నం ఎంపీడీవో శ్రీకృష్ణ, ఈవో ఆర్ డి వేణుగోపాల మూర్తి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో శ్రీ వేమ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 7 :** రాష్ట్రవ్యాప్తంగా శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ పరీక్ష ఫలితాల్లో నాయుడుపేట పట్టణంలోని శ్రీ వేమ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఘన విజయం సాధించి, ప్రభంజనం సృష్టించారు.ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన సమావేశంలో శ్రీ వేమ జూనియర్ కళాశాల డైరెక్టర్ పి శ్రీనివాసులు రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు. ప్రతి సబ్జెక్టులో తమ కళాశాల విద్యార్థులు పట్టణ ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలను సాధించి ప్రభంజనం సృష్టించారని తెలియజేశారు.గత 30 ఏళ్లుగా శ్రీ వేమ జూనియర్ కళాశాల స్టాండర్డ్ ఫలితాలు సాధిస్తుందని తెలిపారు. ఇంప్రూవ్మెంట్ పరీక్ష ఫలితాల్లో 18 మంది విద్యార్థులు 460 మార్కులు పైగా సాధించారని తెలిపారు. 15 మంది విద్యార్థులు 450 పైగా మార్కులు సాధించారు అన్నారు. 45 మంది విద్యార్థులు 400 కు పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. శ్రీ వేమ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఇప్పుడు మెంట్ ఫలితాలు వివరాలను తెలియజేశారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో వి శ్రీ హాసిని 465, బి నేహా శ్రీ 465, కే జాహ్నవి 465, ఎన్ అఖిల 464,వి. శ్రీహర్షిణి 463, బి తేష్ని శ్రీ 463, వి మునిపుష్యంత్ 463, ఎస్ నాగశ్రీ చరిత 463, బి సాయి శ్రావణి 463, బి శ్రేయ 463, ఏ వేణు 463, వై కీర్తన 462, కే అక్షయ 462, సిహెచ్ సుప్రియ 461, ఎం మునిరాజా 461, టి ఆదిత్య 461, ఆర్ సిరి 460, బి రుషిత 460, టి అక్షయ 459, పి రేష్మ 459, వి మౌనిష్ 459, వై హేమ తేజ 458, టి గురు శృతి 458, ఏ ముని తనుజ 457, కే పద్మజ 457, జి మహిత 456, ఎస్ వి ఎల్ మౌనిక 455,వి స్నేహ 455, ఓ హిమబిందు 454, షేక్ ము బషీర్ 454, పి గురు సృజన్ 452, ఎస్ కారుణ్య హాసిని 452, ఎం జీవన్ కళ 451, షేక్ కుషల్ 448, ఏ లక్ష్మీ ప్రసన్న 446, సిహెచ్ హేమ తేజ 446, ఎస్ సంజు శ్రీ 440, ఏ యామిని మార్కులు సాధించారు. అలాగే బైపిసి ప్రథమ సంవత్సరంలో బి ఫైజి 433, షేక్ అఫ్రా అంజుమ్ 421, షేక్ మునిబా అంజుమ్ 412 మార్కులు సాధించారు. ఎం ఇ సి గ్రూప్ లో టి ఐశ్వర్య 472, టీ భవ్య శ్రీ సాధ్విక 448 మార్కులు సాధించారు. సీఈసీ గ్రూపులో ముని గంగాధర్ 453 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేమ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ, పలువురు అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో వివేకానంద విద్యార్థినికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

### సంబరాలు జరుపుకున్న వివేకానంద కళాశాల యాజమాన్యం



**పొదిలి, పెన్ పవర్, జూన్ 7 :** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి పొదిలి వివేకానంద కళాశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించింది ఆ కళాశాలకు చెందిన విద్యార్థిని మహమ్మద్ తహేర ఫాతిమా బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకులో నిలిచింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం స్థానిక వివేకానంద కళాశాల ప్రాంగణంలో యాజమాన్యం కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ భవనం శ్రీనివాసరెడ్డి, మేడా కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి తమ కళాశాలకు చెందిన విద్యార్థిని ప్రతిభ చాటడం ఎంతో గర్వకారణమని కళాశాల డైరెక్టర్లు వై వెంకటేశ్వరరావు, కె.వి రమణారెడ్డి చెప్పారు అలాగే ఇటీవల వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన షేక్ రబ్బాని ముస్కాన్ ప్రతిభ అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని కళాశాల డైరెక్టర్లు వెంకటేశ్వరరావు, రమణారెడ్డి తెలియజేశారు.

## గజ వాహనంపై శ్రీ గోవింద రాజస్వామి అభయం

















